షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 51 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 21 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 51 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Saturday 21 February 2026 PAGES : 8 PRICE : 3/-

## వైకాపా ఎమ్మెల్సీలు క్షమించరాని పాపం చేశారు: మంత్రి లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 20)

వైకాపా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. చెప్పులు వేసుకొని దేవుడి ఫొటోతో సభలోకి వెళ్లినట్లు సాక్ష్యం చూపించగలరా అని బొత్స సవాల్ విసరగా.. స్పందించిన నారా లోకేశ్ ఎక్స్‌లో తాజాగా ఓ వీడియోను పోస్టు చేశారు. చెప్పులు, బూట్లు వేసుకొని దేవుడి ఫొటో పట్టుకెళ్లిన ఫొటోలు, వీడియోను విడుదల చేశారు. "మీకు దేవుడంటే భక్తి, భయం లేదు. హిందువుల మనోభావాలంటే లెక్కే లేదు. బూట్లు, చెప్పులతో వేంకటేశ్వరస్వామి చిత్రపటాలను పట్టుకొని మహాపరాధం చేశారు. కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్లడం క్షమించరాని పాపం" అని లోకేశ్ మండిపడ్డారు.ఏపీ శాసనమండలిలో ఇవాళ ఉదయం గందరగోళ -మిగతా 2లో

## జగన్.. ఉపాధి హామీ పథకంపై నోరు విప్పరెందుకు?: వైఎస్ షర్మిల



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 20)

పేదల జీవితాల్లో ఎన్నో మార్పులు తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి ప్రధాని నరేంద్రమోదీ తీరని అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. గురువారం వినుకొండ నియోజకవర్గం, శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎంతో మంది పేదల కడుపు నింపుతున్న ఉపాధి హామీ పథకాన్ని రూపుమాపుతుంటే జగన్ నోరు విప్పకపోవడం అన్యాయమన్నారు. ఉపాధి హామీ పథకం వచ్చాక గ్రామాల్లో కరవు, కాటకాలు, వలసలు, ఆకలిచావులు తప్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. పేదల కడుపు నింపే ఉపాధిపై -మిగతా 2లో

## ఆ రోజు త్వరలోనే వస్తుంది

### ఢిల్లీ ఏఐ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు

- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుందని ధీమా వ్యక్తం చేసిన సీఎం
- గూగుల్ రాకతో విశాఖ ఏఐ డేటా హబ్‌గా ఎదుగుతుందని వెల్లడి
- క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు తయారు చేసేలా ఏపీలో ఎకోసిస్టం
- ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామని స్పష్టీకరణ




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 20)

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.

ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి -మిగతా 2లో

## కృత్రిమ మేధకు మానవ్ శక్తి



- ▶విలువల వన్నెలద్దుదాం
- ▶డేటా సార్వభౌమత్వాన్ని కాపాడదాం
- ▶టెక్నాలజీపై మానవ నియంత్రణ అవసరం
- ▶కృత్రిమ మేధకు ప్రజలు ముడి సరకు కాకూడదు
- ▶ఏఐ సమిట్ దేశాధినేతల ప్లీనరీలో ప్రధాని మోదీ పిలుపు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 20)

కృత్రిమ మేధలో (ఏఐ) అనైతిక వ్యవహారశైలికి అంతం లేదని, డేటా సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, రక్షణ చర్యలు పారదర్శకంగా ఉండటానికి దానికి నైతిక బలమిద్దామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆకాంక్షిత భారత్‌లో అంతర్జాతీయ ఏఐ ప్రయాణం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. 'భారత్ బుద్ధుడి నేల. సరిగా అర్థం చేసుకోవడం ద్వారానే సరైన చర్యలు చేపట్టవచ్చని ఆయన చెప్పేవారు. అందుకే అందరూ కలిసి ఏఐ సరైన ముద్ర వేసేలా రోడ్డు మ్యాప్‌ను సృష్టించాల్సిన అవసరముంది. మనం సరైన ఉద్దేశంతో.. సరైన సమయంలో.. నిర్ణయాలు తీసుకున్నప్పుడే సరైన ఫలితం కనిపిస్తుంది' అని మోదీ స్పష్టం చేశారు. ఇండియా ఇంపాక్ట్ సమిట్‌ను గురువారం దిల్లీలోని భారత మండపంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐ సక్రమ వినియోగానికి 'మానవ్' విజన్‌ను ఆవిష్కరించారు. అనంతరం దేశాధినేతల ప్లీనరీలో ప్రసంగించారు. వేగంగా ఎదుగుతున్న ఏఐ టెక్నాలజీని ప్రజలే కేంద్రంగా ఉపయోగించుకునే వ్యవస్థలను తయారు చేయాలని, సార్వభౌమత్వం, సమ్మిళితత్వాలను గౌరవిస్తూ ఉపయోగించుకోవాలని అభిప్రాయపడ్డారు. ఏఐ నైతికతలో కంపెనీలకు బాధ్యత ఉందని పేర్కొన్నారు. కొన్ని దేశాలు ఏఐని రహస్యంగా భావిస్తున్నాయని, కానీ దానిని అందరితో పంచుకుని ప్రపంచం మంచి కోసం ఉపయోగించాలని భారత్ భావిస్తోందని తెలిపారు.

ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా సహా పలు దేశాధినేతలతో ప్రధాని మోదీ

ఏఐకి భారత్ భయపడదు : ఏఐకి భారత్ భయపడబోదని ప్రధాని స్పష్టం చేశారు. దానిని షేర్ చేసుకోవడం, ఓపెన్ కోడ్‌ల ద్వారా ప్రపంచానికి మంచి చేసేలా ఉపయోగించుకోవచ్చని నమ్ముతున్నామని తెలిపారు.ఏఐ విషయంలో సంక్షేమం, సంతోషం తమ బెంచ్‌మార్క్ అని, వీటికి భరోసా కల్పించడంలో -మిగతా 2లో


## రాష్ట్రపతి, ప్రధానితో దేశాధినేతల భేటీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 20)

ఏఐ సమిట్‌లో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చిన పలువురు దేశాధినేతలతో రాష్ట్ర పతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ సమావేశమయ్యారు. స్లోవేకియా, సెర్బియా, ఎస్తోనియా అధ్యక్షులు పీటర్ పెల్లగ్రిని, అలెగ్జాండర్ ఉసిక్, అలార్ కరిస్‌తో రాష్ట్రపతి సమావేశమయ్యారు.ప్రధాని మోదీ.. స్విట జర్లాండ్ అధ్యక్షుడు గయ్ పర్మెలిన్, నెదర్లాండ్స్ ప్రధాని డిక్ స్కూఫ్‌లతో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అబుధాబీ యువరాజు షేక్ ఖాలెద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో ప్రధాని భేటీ అయ్యారు. భారత్, యూఏఈల మధ్య పెట్టు బడులపై వారి మధ్య చర్చలు జరిగాయి. అంత రిక్షం, అణు ఇంధనం, టెక్నాలజీ వంటి రంగాల్లో సహకారంపై మాట్లాడుకున్నారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగంలో సహక రించుకోవాలని ప్రధాని మోదీ, గ్రీస్ ప్రధాని కిరియాంకో మిట్సోటకిస్.. భేటీ సందర్భంగా నిర్ణయించారు.పలువురు అంతర్జాతీయ కంపె నీల సీఈవోలతో ప్రధాని భేటీ అయ్యారు. సీఈవో రౌండ్ టేబుల్ పేరుతో జరిగిన సమావేశంలో వారంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వారితో ఏఐ, పెట్టుబడు లపై చర్చలు జరిపారు. -మిగతా 2లో

## ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కు హాజరైన సీఎం చంద్రబాబు...



### దిగ్గజ సంస్థలతో 7 కీలక ఒప్పందాలు

### ఢిల్లీ ఏఐ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 20)

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ రంగాల్లో ప్రపంచ స్థాయి హబ్‌గా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ ముందడుగు వేసింది. భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకుని, యువతకు ఉజ్వల అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరిగిన 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026'లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఐబీఎం, ఐఐటీ మద్రాస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో ఏడు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేసి, దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే ఈ ఒప్పందాల ప్రధాన ఉద్దేశం.ఈ ఒప్పందాలు రాష్ట్రంలో ఏఐ, క్వాంటం రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు మార్గం సుగమం చేయనున్నాయి. విద్యార్థులు, యువతకు అత్యాధునిక సాంకేతికతలో శిక్షణ ఇవ్వడం, -మిగతా 2లో

## సునీత యాత్ర.. 'కల్పనా చావ్లా' తరహా ప్రాణాంతక వైఫల్యమే నాసా సంచలన నివేదిక



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 20)

భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ వారం రోజుల అంతరిక్ష యాత్ర కాస్తా.. అనివార్య కారణాల వల్ల నెలల పాటు గడిచింది. యావత్ ప్రపంచం ఉత్కంఠగా చూసిన ఆ రోదసి యాత్రపై అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. ఆ మిషన్ 'ప్రాణాంతక వైఫల్యమేనని' అంగీకరించింది. దానిని 'టైప్-ఏ' ప్రమాదంగా అభివర్ణించింది. వ్యోమగాములు సునీతా విలియమ్స్ , బుచ్ విల్‌మోర్ ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ మిషన్‌పై నాసా 311 పేజీల నివేదిక విడుదల చేసింది. ఈ సందర్భంగా నాసా చీఫ్ జేర్డ్ ఐజాక్‌మ్యాన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భద్రతాపరమైన హెచ్చరికలను విస్మరించి నాటి నాసా మేనేజ్‌మెంట్, బోయింగ్ మిషన్‌పై ముందుకెళ్లారని వెల్లడించారు. "2024 జూన్‌లో ఈ మిషన్‌ను ప్రయోగించిన వెంటనే సమస్య మొదలైంది. రాకెట్‌కు థ్రస్ట్‌ను ఉత్పత్తి చేసే స్పేస్‌క్రాఫ్ట్ ప్రొపల్షన్ వ్యవస్థ విఫలమవడం ప్రారంభించింది. స్పేస్ స్టేషన్‌కు సమీపిస్తుండగానే ఐదు థ్రస్టర్లు పనిచేయడం ఆగిపోయాయి. దీనికితోడు హీలియం లీకేజీ మరింత భయపెట్టింది. అయితే, అదృష్టవశాత్తూ డాకింగ్ సురక్షితంగా పూర్తవడంతో వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగలిగారు" అని ఈ నివేదికలో వెల్లడించారు. భద్రతాపరమైన ప్రొటోకాల్స్‌ను పక్కనబెట్టి ప్రయోగాన్ని అనుకున్న షెడ్యూల్‌కు చేపట్టేలా నాసా మేనేజర్లపై ఒత్తిడి తెచ్చినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ మిషన్‌ను టైప్-ఏ వైఫల్యంగా ధ్రువీకరించడంతో వ్యోమగాముల ప్రాణాలను పణంగా పెట్టి ప్రయోగం -మిగతా 2లో

## చాలా పెద్ద తప్పు చేశావు జగన్!

- లడ్డూ కల్తీ ఆరోపణలకు నిరసనగా మండలిలో వైసీపీ నిరసన
- శ్రీవారి చిత్రపటాలను వైసీపీ ఎమ్మెల్సీలు అవమానించారని లోకేశ్ ఆరోపణ
- చెప్పులతో వెంకన్న ఫొటోలు పట్టుకోవడం క్షమించరాని పాపమన్న లోకేశ్
- జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని తీవ్ర విమర్శలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 20)

వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను అవమానించారని, ఇది క్షమించరాని పాపమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని, హిందువుల మనోభావాలంటే అస్సలు లెక్కేలేదని ఆయన మండిపడ్డారు.తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలకు నిరసనగా వైసీపీ సభ్యులు శుక్రవారం శాసనమండలికి శ్రీవారి చిత్రపటాలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బూట్లు, చెప్పులతోనే స్వామివారి చిత్రపటాలను పట్టుకుని ప్రదర్శించారని, సభ ముగిశాక వాటిని -మిగతా 2లో

## ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పడంపై పురందేశ్వరి ఫైర్

### ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ తీరుపై బీజేపీ ఎంపీ పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం

### రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించారని ఆరోపణ

### అంతర్జాతీయంగా భారత్‌ను అవమానించడానికే ఈ చర్యలని విమర్శ



2

# కృత్రిమ మేధకు మానవ్ శక్తి

ప్రజలు ఏఐకి డేటాగా, ముడి సరకుగా ఉండకూడదని స్పష్టం చేశారు. టెక్నాలజీపై మానవ నియంత్రణ ఉండాలని ప్రధాని స్పష్టం చేశారు. ఉదాహరణకు జీపీఎస్‌నే తీసుకుంటే.. అది ఎటు వెళ్లాలో సూచిస్తుందని, తుది నిర్ణయం మాత్రం మనమే తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. 'ప్రస్తుతం ఏఐని చూసి భయపడేవారు కొందరైతే.. దానిని అదృష్టంగా భావించేవారు మరికొందరు. భారత్ ఇందులో అదృష్టాన్ని, భవిష్యత్తునే చూస్తోంది' అని ప్రధాని స్పష్టం చేశారు. పాఠశాలల సిలబస్‌ను రూపొందించినట్లే ఏఐని పిల్లలకు సురక్షితంగా ఉండేలా చూడాలని మోదీ అభిప్రాయపడ్డారు. అది కుటుంబానికి దారి చూపేలానూ ఉండాలని స్పష్టం చేశారు.

### చెల్లింపుల గతిని మార్చిన యూపీఐ

దేశంలో యూపీఐ చెల్లింపుల సమర్థతను మోదీ ప్రస్తావించారు. క్లిష్ట సమయాల్లోనూ ప్రజలు సులభంగా చెల్లింపులు జరిపేలా భారత్ యూపీఐ ద్వారా భరోసా కల్పించిందని, డిజిటల్ అంతరాలను తొలగించిందని వివరించారు.

ఇటీవలి సంవత్సరాల్లో మేం శక్తిమంతమైన డిజిటల్ ప్రజామౌలిక సదుపాయాల వ్యవస్థను నిర్మించామని, ఎందుకంటే టెక్నాలజీని శక్తిమంతమైన పరికరంగా కాకుండా.. సేవలకు మాధ్యమంగా వినియోగించుకుంటున్నామని ప్రధాని తెలిపారు.

### సదస్సులో మోదీ, మెక్రాన్ మంతనాలు
### టెక్నాలజీ, మానవత్వం మిళితం కావాలి: మెక్రాన్

ఏఐ సమ్మిళిత అభివృద్ధి కోసం టెక్నాలజీ, మానవత్వం మిళితం కావాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ పేర్కొన్నారు. ప్రస్తుతం భౌగోళిక ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అన్ని డిజిటల్ టూల్స్‌కు మార్గదర్శకత్వం కోసం సమగ్ర విధానం కావాలని పిలుపునిచ్చారు. భారత్, ఫ్రాన్స్ కలిసి ఏఐ ఫ్రేమ్‌వర్క్ కోసం ఉమ్మడిగా పని చేస్తాయని చెప్పారు. ఏఐ సమిట్ ప్లీనరీలో మెక్రాన్ ప్రసంగించారు. 10 ఏళ్ల కిందట ముంబయిలోని వీధి వ్యాపారులు బ్యాంకు ఖాతాలు తెరవడం సాధ్యమయ్యేది కాదని, ప్రస్తుతం వారే తమ ఫోన్ల ద్వారా చెల్లింపులను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఇది టెక్నాలజీ స్టోరీయే కాదని, నాగరికత స్టోరీ అని వివరించారు. ఏ దేశమూ సాధించలేని డిజిటల్ గుర్తింపును భారత్ సాధించిందని తెలిపారు.

### గుటెరస్ సహా పలువురి హాజరు

ఏఐ సమిట్ ప్లీనరీకి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్, ఫ్రాన్స్, బ్రెజిల్, స్విట్జర్లాండ్, శ్రీలంక, సెర్బియా, ఎస్తోనియా అధ్యక్షులు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, లూయిజ్ ఇనాషియో లూలా డ సిల్వా, గయ్ పర్మెలిన్, అనుర కుమార దిసనాయకే, అలెగ్జాండర్ ఉసిక్, అలార్ కరిస్, భూటాన్, మారిషస్, క్రోయేషియా, ఫిన్లాండ్ ప్రధానులు షెరింగ్ తొబ్గే, నవీన్‌చంద్ర రాంగులాం, ఆండ్రెజ్ ప్లెంకోవిక్, పెటెరి ఆర్పో. సీషెల్స్ ఉపాధ్యక్షుడు సెబాస్టియన్ పిళ్లైతోపాటు అగ్రశ్రేణి కంపెనీల సీఈవోలు హాజరయ్యారు.

ఏఐ సమిట్‌లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రశంసించారు. ఏఐపై దేశ దూరదృష్టిని, బాధ్యతను ఈ ప్రసంగం ప్రతిబింబించిందని పేర్కొన్నారు.

### 11 భాషల్లో ప్రధాని ప్రసంగం

మోదీ ప్రసంగం సందర్భంగా ఏఐలో భారత్ పురోగతి ఆవిష్కృతమైంది. ఆయన ప్రసంగాన్ని రియల్‌టైమ్‌లో 11 భాషల్లో అనువదించారు. సంజ్ఞల భాషలోనూ ప్రదర్శించారు. ప్రధాని ప్రసంగాన్ని తెలుగు, తమిళం, అస్సామీస్, బంగ్లా, ఆంగ్లం, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ భాషల్లోకి అనువదించారు.

## ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పడంపై పురందేశ్వరి ఫైర్

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 20)**

రాజకీయాలు చేయొచ్చు కానీ దేశ గౌరవాన్ని తగ్గించొద్దని హితవు కాంగ్రెస్ పార్టీ తీరు దేశానికి తీవ్ర అవమానకరంగా ఉందని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శించారు. భారత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా గ్లోబల్ ఏఐ సమ్మిట్‌ను నిర్వహిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం గందరగోళం సృష్టించిందని ఆమె మండిపడ్డారు. దేశ గౌరవాన్ని పక్కనపెట్టి, అంతర్జాతీయ వేదికపై భారత్‌ను అగౌరవపరిచేలా వ్యవహరించిందని ఆరోపించారు.ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ.. "భారత్ తన సాంకేతిక నాయకత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే సమయంలో, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సమ్మిట్ వేదిక వద్ద చొక్కాలు విప్పి గందరగోళం సృష్టించారు. అంతర్జాతీయంగా మన దేశాన్ని అవమానించడానికే ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడ్డారు," అని పురందేశ్వరి పేర్కొన్నారు.భారత్ ఒక టెక్నాలజీ దిగ్గజంగా ఎదిగేందుకు కృషి చేస్తున్న తరుణంలో ఇలాంటి ప్రవర్తన దేశ పతనానికి దారితీస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "రాజకీయ

## మొదటి పేజీ తరువాయి

వ్యతిరేకత ఉండొచ్చు, కానీ దానికోసం దేశ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా దిగజార్చడం సరికాదు. ఇలాంటి చర్యలను భారత్ సహించదు" అని పురందేశ్వరి స్పష్టం చేశారు.

## వైకాపా ఎమ్మెల్సీలు క్షమించరాని పాపం చేశారు: మంత్రి లోకేశ్

పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ ద్వారా తితిదేకు నెయ్యి సరఫరాపై చర్చించాలని వైకాపా సభ్యులు రవిబాబు, తూమాటి మాధవరావు, మంగమ్మ ఇచ్చిన వాయిదా తీర్మానాలను మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు తిరస్కరించారు. దీంతో సభలో వైకాపా ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. వేంకటేశ్వర స్వామి ఫొటోలు, ప్లకార్డులు పట్టుకుని పోడియం చుట్టుముట్టి ఆందోళనకు దిగారు. సభా కార్యకలాపాలను అడ్డుకున్నారు. వైకాపా ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుని ఫొటో పట్టుకుని నిరసన చేశారు. వైకాపా ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో నిరసన తెలపడంపై అధికార పక్ష సభ్యుల తీవ్ర అభ్యంతరం తెలిపారు.

## జగన్.. ఉపాధి హామీ పథకంపై నోరు విప్పరెందుకు?: వైఎస్ షర్మిల

బీజేపీ కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని చూస్తున్నారని, కొత్త చట్టం తెచ్చి గ్రామాల్లో ఉపాధి లేకుండా చేశారని విమర్శించారు. వీబీజీరామ్ పథకాన్ని తీసుకువచ్చి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపారన్నారు.

## ఆ రోజు త్వరలోనే వస్తుంది

క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు.పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

## రాష్ట్రపతి, ప్రధానితో దేశాధినేతల భేటీ

### ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్
### రఫేల్‌తో భారత్ శక్తిమంతం: మెక్రాన్

భారత్ రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు అంశాన్ని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్వాగతించారు. ఈ యుద్ధ విమానాలు భారత్‌ను బలీయమైన సైనిక శక్తిగా మారుస్తాయని తెలిపారు. 'భారత ప్రభుత్వానికి, దసో ఏవియేషన్‌కు మధ్య జరుగుతున్న చర్చల్లో రఫేల్ కొనుగోళ్లు ఓ భాగం. దీనిపై ఎందుకు విమర్శలు వస్తున్నాయో అర్థం కావడం లేదు. ఎందుకంటే ఈ డీల్ భారత్‌ను సైనికపరంగా మరింత శక్తిమంతం చేస్తుంది. స్థానికంగా మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇటీవల భారత్- ఫ్రాన్స్‌ల మధ్య సంబంధాలను 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచాలని నిర్ణయించాం. ఇందులో రఫేల్ ఒప్పందం కీలకపాత్ర పోషిస్తుంది' అని మెక్రాన్ వ్యాఖ్యానించారు.

## ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కు హాజరైన సీఎం చంద్రబాబు...

ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగాన్ని పెంచడం, తద్వారా పాలనను సులభతరం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

### ఒప్పందం - 1: యూఎన్‌ఐసీసీతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ (యూఎన్‌ఐసీసీ)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం అమరావతి క్వాంటం వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఒక ఏఐ క్వాంటం నైపుణ్య కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ఏర్పాటు కానుంది. దీనిని ఒక ఏఐ-క్వాంటం డిజిటల్ ఎంబసీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో యూఎన్‌ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ పాల్గొన్నారు.

### ఒప్పందం - 2: ఐబీఎంతో లక్ష మందికి శిక్షణ

ప్రపంచ టెక్ దిగ్గజం ఐబీఎంతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని లక్ష మంది యువతకు క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఐబీఎం గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం ద్వారా పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అందించనున్నారు. ఐబీఎం ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్, ఇతర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఒప్పందం - 3: నీలిట్‌తో ఏఐ, క్వాంటం యూనివర్సిటీకి ఎంవోయూ

దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్ యూనివర్సిటీని ఏపీలో ఏర్పాటు చేసేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ (నీలిట్)తో ఒప్పందం కుదిరింది. ఈ యూనివర్సిటీకి కేంద్రం నిధులు సమకూర్చనుండగా, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించనుంది. అమరావతిని క్వాంటం కంప్యూటింగ్‌లో జాతీయ హబ్‌గా మార్చడం దీని లక్ష్యం. నీలిట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి ఒప్పందంపై సంతకం చేశారు.

### ఒప్పందం - 4: స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మాణం

రాష్ట్ర స్థాయిలో ఐదు అంచెల స్వదేశీ ఏఐ స్టాక్‌ను నిర్మించేందుకు భారత్ జెన్-నెక్స్ జెన్-ఐబీఎంలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇది ప్రభుత్వ సంస్థలకు సేవలు అందించడంతో పాటు, 22 భారతీయ భాషలను అనుసంధానించే వేదికగా పనిచేస్తుంది.

### ఒప్పందం - 5: కాలిబో ఏఐతో నైపుణ్య బలోపేతం

రాష్ట్రంలోని 50 ఉన్నత విద్యాసంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేందుకు కాలిబో ఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్‌బాక్స్, ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు, ఫ్యాకల్టీకి శిక్షణ ఇవ్వనున్నారు. ఏఐ ఆధారిత కరిక్యులమ్ రూపకల్పనపై కూడా ఈ ఒప్పందంలో దృష్టి సారించారు.

### ఒప్పందం - 6: వైజర్ సంస్థతో మరో నైపుణ్య కేంద్రం

అమరావతి క్వాంటం వ్యాలీలో మరో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు వైజర్ సంస్థతో ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది చివరి నాటికి మూడున్నర లక్షల మందికి, 2027 నాటికి ఆరు లక్షల మందికి ఏఐ-క్వాంటం రంగాల్లో శిక్షణ ఇవ్వాలని వైజర్ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

### ఒప్పందం - 7: ఐఐటీ మద్రాస్‌తో ఏఐ ట్యూటర్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ట్యూటర్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ టెక్నాలజీకి చిరునామాగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## సునీత యాత్ర.. 'కల్పనా చావ్లా' తరహా ప్రాణాంతక వైఫల్యమే: నాసా సంచలన నివేదిక

చేపట్టామని నాసా అంగీకరించినట్లయ్యింది.

### ఏంటీ టైప్-ఏ ప్రమాదం..?

ఈ మిషన్‌ను నాసా 'టైప్-ఏ' ప్రమాదంగా ప్రకటించడం ఏరోస్పేస్ ఇండస్ట్రీని షాక్‌కు గురిచేసింది. సాధారణంగా అత్యంత విపత్కర యాక్సిడెంట్లకు దీన్ని పేర్కొంటారు. 2003లో జరిగిన కొలంబియా షటిల్ డిజాస్టర్‌ను 'టైప్-ఏ' ప్రమాదంగా పిలుస్తారు. ఆ ప్రమాదంలోనే భారత అమెరికన్ వ్యోమగామి కల్పనా చావ్లా సహా మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు కూడా ఇంజినీర్ల ఆందోళనలను పట్టించుకోకుండా మిషన్‌ను ప్రయోగించడంతో ఆ విషాదం చోటుచేసుకుంది.

గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో (ఘ్ఖతీశ్రీఱఅవతీ) సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ప్రణాళిక ప్రకారం వీరు 8 రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. అనంతరం వీరిని తీసుకొచ్చేందుకు బోయింగ్ అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు తొమ్మిది నెలల తర్వాత 2025 మార్చిలో వీరిద్దరూ సురక్షితంగా భూమిని చేరుకున్నారు.

## చాలా పెద్ద తప్పు చేశావు జగన్!

అక్కడే వదిలేసి వెళ్లారని లోకేశ్ ఆరోపించారు.ఈ ఘటనపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. "శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా, కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం క్షమించరాని పాపం. వెంకన్నతో పెట్టుకోవద్దు జగన్!" అంటూ లోకేశ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మేరకు తన విమర్శలకు ఆధారంగా నారా లోకేశ్ వీడియోను కూడా పంచుకున్నారు.


## నేడు వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

### సీతారామాంజనేయ స్వామి వార్షికోత్స వేడుకల్లో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
### ఆలయ నిర్వాహకులు పూనిపర్తి పెంచల సుబ్బరాజ




**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 20)**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి 34 వ వార్డులో రాజు గారి వీధిలో వెలిసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం 13,వ వార్షికోత్సవ వేడుకలను శనివారం వేద పండితులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తాదులందరూ విశేష సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు పూనిపర్తి పెంచల సుబ్బరాజ, అనిల్ కుమార్ రాజు పలువురు దేవాలయం కమిటీ సభ్యులు పలువురు భక్తులకు ఆహ్వానం పలికారు. శనివారం ఉదయం తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృత అభిషేకం, సింధూరం అర్చన, ఆకు పూజ తో పాటు వివిధ రకాల ప్రత్యేక చండీ హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం 12 గంటలకు అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిశీచేందుకు విచ్చేయుచున్న భక్తులందరికీ కూడా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున భక్తాదులందరూ విరి విరిగా పాల్గొని స్వామివారి వార్షిక ఉత్సవాలలో జయప్రదం చేయాలని పలువురు కమిటీ సభ్యులు తెలిపారు.



### సీతారాముల కళ్యాణ మహొూత్సవంలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలి

రాజు గారి వీధిలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శనివారం మధ్యాహ్నం వైభవంగా నిర్వహించబో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తాదులందరూ విరివిరిగా పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి జయప్రదం చేయాలని ఆలయ నిర్వహకులు కోరారు.






## జిల్లాలో 7443 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉంది

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 20)**



బాపట్ల జిల్లాలో రబీ సీజన కు సంబంధించి 7443 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ సీజన్‌కు సంబంధించి 7443 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రబీ సీజన్‌కు సంబంధించి నేటి నుండి రాబోయే 21 రోజులకు గాను 7443 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1345 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాలలో 705 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో 136 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2300 మెట్రిక్ టన్నులు. మార్క్ ఫెడ్ గోదాములలో 2947 మెట్రిక్ టన్నులు, టోకు వ్యాపారుల దగ్గర 184 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాములలో 129 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50 యూరియాను ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.





ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

21.02.26 శనివారం


# కూటమి ప్రభుత్వంలో 'ఉపాధి' కరువు

- ఉపాధి పనిలో వెనుకబడిన పుల్లలచెరువు మండలం
- ఏడు పంచాయతీల్లో వందరోజుల కుటుంబాల సంఖ్య గుండు "సున్నా"
- 11 పంచాయతీలలో సింగిల్ డిజిట్ కే పరిమితం
- మండలంలో మొత్తం 16 వేలకి పైన కుటుంబాల సంఖ్య
- 100 రోజులు కల్పించింది కేవలం 33 కుటుంబాలకే
- ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న సమయం కేవలం నెల రోజులే
- పనులు లేక ఇళ్ల వద్దనే ఖాళీగా ఉంటున్న కూలీలు
- పని కావాలని అడిగిన మౌనంగా అధికారులు



| S.No | Panchayat | 100 Days |
|---|---|---|
| 1 | CHAPALA MADUGU | 0 |
| 2 | KOMAROLU | 0 |
| 3 | MUTUKULA | 0 |
| 4 | NAYUDUPALEM | 0 |
| 5 | PEDDA PRC | 0 |
| 6 | PULLALA CHERUVU | 0 |
| 7 | RACHA KONDA | 0 |
| 8 | MALLAPALEM | 1 |
| 9 | MARRIVEMULA | 1 |
| 10 | YENDRA PALLI | 1 |
| 11 | NARA JAMULA THANDA | 2 |
| 12 | GANGAVARAM | 3 |
| 13 | MANE PALLI | 3 |
| 14 | PIDIKITIVARI PALLI | 3 |
| 15 | KAVALA KUNTLA | 4 |
| 16 | SATHA KODU | 4 |
| 17 | SUDHAKURAVA THANDA | 4 |
| 18 | ISUKATRIPURAVARAM | 7 |
| | Total | 33 |

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 20)**

కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవడమే కొంతమంది అధికారుల లక్ష్యం.... అధకారులు పని చేయడంలో ముందుండరు కానీ పని చేయకుండా ఉండాలంటే మాత్రం మార్కాపురం జిల్లాలోని అధికారులు ముందు వరుసలో ఉంటారు. ఒక్క ఉపాధి హామీ పథకం అధికారులే కాదు ఏ ప్రభుత్వ కార్యాలయంలో చూసినా అధికారులు పని చేసేందుకు ముందుండరు... అందుకు నిదర్శనంగా చాలా ప్రభుత్వకార్యాలయాలు ఉన్నాయని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఓ వైపు కూటమి ప్రభుత్వం ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నా వారి స్థాయిలో ప్రభుత్వానికి ఏ మాత్రం చెడ్డపేరు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే కింది స్థాయిలో అధికారులు మాత్రం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కేవలం వీరంతా కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. అటువంటి అధికారులకే కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు సిఫారసులు కూడా చేస్తున్నారు. స్థానిక అధికార పార్టీ నేతల సిఫారసులు లేనిదే ఉద్యోగాలు రాని పరిస్థితి మరి ఆ ప్రజాప్రతినిధులు అధికారులకు ఏ విధమైన సలహాలు ఇస్తున్నారో లేదో తెలియాల్సి ఉంది. తాము వేసుకున్న అధికారులే ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నా వారినే వెనకేసుకొస్తున్న నాయకులదే ప్రధాన తప్పుగా చెప్పాలి. మరి ఇప్పటికైనా ప్రజలకు పనులు చేసే అధికారులను తీసుకువచ్చి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తారో ప్రభుత్వం ఎటుపోతే మనకేమిలే అన్నట్లుగా ఉండి పనులు చేయని అధికారులకు వత్తాసు పలుకుతారో వారే తేల్చుకోవాలి....!

పుల్లలచెరువు మండలంలో ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారుతోంది. ప్రతి సంవత్సరం జాబ్ కార్డుల సంఖ్య పెరుగుతున్నా, కూలీలకు కల్పించే పని దినాల సంఖ్య మాత్రం గణనీయంగా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మండలం వ్యాప్తంగా 19



పంచాయతీల్లో సుమారు 16,087 జాబ్ కార్డులు ఉండగా, ఈ ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పని పూర్తి చేసుకున్న కుటుంబాల సంఖ్య కేవలం 33 (గారపెంట మినహా) కే పరిమితం కావడం గమనార్హం.

**ఏడు పంచాయతీల్లో నిల్.. 11 చోట్ల సింగిల్ డిజిట్!**

అధికారిక గణాంకాల ప్రకారం (పక్కన ఉన్న పట్టిక చూడవచ్చు) మండలంలోని చాపలమడుగు, కొమరోలు, ముటుకుల, నాయుడుపాలెం, పెద్ద పీఆర్సీ, పుల్లలచెరువు, రాచకొండ అనే ఏడు పంచాయతీల్లో ఒక్క కుటుంబం కూడా 100 రోజుల పని పూర్తి చేయలేదు. అంటే అక్కడ ఉపాధి కల్పన 'సున్నా' అని స్పష్టమవుతోంది. మిగిలిన 11 పంచాయతీల్లో కూడా పరిస్థితి దారుణంగా ఉంది. అక్కడ కూడా వంద రోజుల పని చేసిన కుటుంబాల సంఖ్య సింగిల్ (8 నుండి 18) డిజిట్ కే పరిమితం అయ్యాయి.

**గత ఏడాదితో పోలిస్తే భారీగా తగ్గిన పనిదినాలు**

గత ఆర్థిక సంవత్సరంలో మండలంలో 6,61,763 పని దినాలు కల్పించగా, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 4,79,876 కు మాత్రమే పరిమితమయ్యాయి. అలాగే గతేడాది 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల సంఖ్య 916 ఉండగా, ఈ ఏడాది గారపెంటను కలిపినా ఆ సంఖ్య 60 దాటకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది.

**మౌనంగా అధికారులు.. ఆందోళనలో కూలీలు**

ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం నెల రోజులు మాత్రమే సమయం ఉంది. పనులు లేక కూలీలు ఇళ్ల వద్దే ఖాళీగా ఉంటున్నారు. పని కావాలని అడిగితే క్షేత్రస్థాయిలో ఉండే ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూలీలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే పనులు ప్రారంభించి తమను ఆదుకోవాలని మండల ఉపాధి హామీ కూలీలు డిమాండ్ చేస్తున్నారు. వెనుకబడిన మార్కాపురం జిల్లాలో ఇలాంటి అధికారుల వల్ల జిల్లా అభివృద్ధి మరింత వెనుకబాటుకు గురవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరి ఆ వెనుకబాటు తనాన్ని పారద్రోలుతారో లేదో చూడాలి మరి...!

## లైసెన్స్ రద్దు బెదిరింపుతో రూ.20 వేలు లంచం

### లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కిన వ్యవసాయ అధికారి కేసు నమోదు చేసిన అధికారులు



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 20)**

మండల పరిధిలో అవినీతి ఆరోపణలతో వ్యవసాయశాఖ అధికారి ఏసీబీకి చిక్కిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. తురిమెళ్ళ గ్రామానికి చెందిన రవీంద్ర కుమార్ అనే ఎరువుల దుకాణదారుని లైసెన్స్ రద్దు చేస్తానని బెదిరించి రూ.20,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఏసిబి అధికారుల వివరాల ప్రకారం సంబంధిత వ్యవసాయ శాఖ అధికారి తరచూ తన దుకాణం పై తనిఖీలు నిర్వహిస్తూ లోపాలు చూపించి లైసెన్స్ రద్దు చేస్తానని హెచ్చరిస్తున్నట్లు బాధితుడు పేర్కొన్నాడన్నారు. సమస్య పరిష్కారం కోసం రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపించారు. (తరువాయి 4లో...)

## జనాభా లెక్కల సేకరణలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు కీలకపాత్ర పోషించాలి

### డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ వివిఎల్ఎన్ శర్మ




**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 20)**

జనాభా లెక్కల సేకరణ విషయంలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ వివిఎల్ఎన్ శర్మ కోరారు. ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులతో రాష్ట్రస్థాయి సమావేశం శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది.

## బాపట్ల తీరానికి 'గోవా' మోడల్

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ రెండు రోజుల అధ్యయన పర్యటన




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఫిబ్రవరి 20)**

బాపట్ల తీరాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ నేతృత్వంలోని బృందం గోవాలో రెండో రోజు అధ్యయన పర్యటన నిర్వహించింది. సముద్రం తీర పరిరక్షణ నిబంధనలు, పర్యావరణ సమతుల్యత, పర్యాటక నిర్వహణ విధానాలపై అక్కడి ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి అమలవుతున్న విధానాలను అవగాహన చేసుకుంది. పర్యటనలో భాగంగా గోవా తీర పరిరక్షణ ప్రాధికార సంస్థ అధికారులను కలిసి వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి శుద్ధి, తీర సంరక్షణ చర్యలను పరిశీలించింది. గోవా పర్యాటక ప్రతినిధులతో సమావేశమై సముద్రతీర పర్యాటకంతో పాటు సాహస, సాంస్కృతిక, వారసత్వ ఆధారిత పర్యాటక అభివృద్ధి అవకాశాలను సమీక్షించింది. రవాణా, వసతి (తరువాయి 4లో...)

## అంగరంగ వైభవంగా శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి రథోత్సవం

### వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 20)**

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ మార్కాపురంలో జరిగిన పలు ప్రయివేటు కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత మంత్రి టిజి వెంకటేష్ మార్కాపురంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాసంలో కాసేపు ముచ్చటించారు. అనంతరం వారిరువురూ కలిసి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సత్య జ్యువెలర్స్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన బంగారు, వెండి అభరణాలు అందించి అనతి కాలంలోనే వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి టిజి భరత్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని నిర్వహకులు (తరువాయి 4లో...)



# జనాభా లెక్కల సేకరణలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు కీలకపాత్ర పోషించాలి





ఈ సమావేశంలో జనాభా లెక్కల సేకరణ-2027 కు సంబంధించిన సన్నద్ధత అంశాలు, మాస్టర్ ట్రైనర్స్, ఫీల్డు ట్రైనర్ల ఖరారు, జిల్లా సెన్సస్ అధికారులు, చార్జి అధికారులకు శిక్షణ తదితర అంశాల పై చర్చించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డాక్టర్ వివిఎల్ఎన్ శర్మ మాట్లాడుతూ 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్ర్యం వచ్చాక 8వది, ప్రపంచంలోనే పురాతన మైన జనాభా లెక్కల సేకరణ అని పేర్కొన్నారు. రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్ఎల్ఓ), రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ) జరుగుతుందని తెలిపారు. ఈ సారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో డిజిటల్ అక్షరాస్యత చాలా బాగుందని కావున ఖచ్చితంగా ఉత్తమ డేటాను సేకరించడానికి వీలు కలుగుతుందని డాక్టర్ శర్మ పేర్కొన్నారు. జనాభా గణన డేటా ప్రణాళిక, విధాన అభివృద్ధి, సమాజ అవసరాలను అర్థం చేసుకోవడానికి కీలక మైనదిగా ఆయన చెప్పారు. అంతే గాక ఖచ్చితమైన ప్రణాళిక, వనరుల కేటాయింపు కోసం ప్రక్రియ చాలా ముఖ్యమైనదని చెప్పారు.జనాభా గణన విజయవంతం అనేది అంకిత భావంతో పాల్గొనడంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందన్నారు.అంతేగాక డేటా సేకరణ కోసం నియమించబడే ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్థవంతమైన శిక్షణపై కూడా ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.జనాభా లెక్కల సేకరణ విజయవంతం అనేది సేకరించే డేటాను బట్టి ఉంటుందని చెప్పారు. జనాభా లెక్కల సేకరణకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుండి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని డాక్టర్ శర్మ తెలిపారు. 2027 జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని డిజిటల్ రూపంలో జనాభా లెక్కల సేకరణతో పాటు వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు సహితం వ్యక్తిగతంగా సెల్ఫ్ ఎన్యుమరేట్ చేసుకునేందుకు వీలుందని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ డాక్టర్ శర్మ వెల్లడించారు. జనాభా లెక్కల సేకరణ విషయంలో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సమావేశంలో జనాభా లెక్కల సేకరణ రాష్ట్ర నోడలు అధికారి మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ ఈ సారి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్,వెబ్ పోర్టల్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో ఖచ్చితమైన వివరాలతో కూడిన జనాభా లెక్కల సేకరణకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులుగా జిల్లా కలక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్లలో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక బాధ్యతగా జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జె.నివాస్ మాట్లాడుతూ దేశంలో మొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కావున రాష్ట్రంలో విజయవంతంగా జనాభా లెక్కల సేకరణకు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందుకు సంబంధించి అన్ని జిల్లాలకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి సెన్సస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు తరపున సిడిఎంఏ జి సంపత్ కుమార్, కమీషనర్ సర్వే అండ్ సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్సు ఆర్ కూర్మనాధ్, స్వర్ణ గ్రామ, వార్డుల డైరెక్టర్ శివ ప్రసాద్, జిల్లా సెన్సస్ అధికారులైన జిల్లా కలక్టర్లు, వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన మున్సిపల్ కమీషనర్లు, జేసిలు, డిఆర్ఓలు, అదనపు కమీషనర్లు, డిప్యూటీ కమీషనర్లు, రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి అంగన్వాడి కార్యకర్త ఉస్తెలమూరి విజయలక్ష్మి ఆకస్మిక మృతి



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఫిబ్రవరి 20) మండలంలోని కూచిపూడి గ్రామంలో అంగన్వాడి కార్యకర్తగా పని చేస్తున్న ఉస్తెలమూరి విజయలక్ష్మి (47) శుక్రవారం మృతి చెందారు. కొంత అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఆమె గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విజయలక్ష్మి 2002 సంవత్సరం నుండి అంగన్వాడీ కార్యకర్తగా పనిచేస్తూ గ్రామంలో గర్భవతులకు, బాలింతలకు, చంటి పిల్లలకు విశేష సేవలు అందించి అందరి ఆదరభిమానాలను సంపాదించుకున్నారు. విజయలక్ష్మికి భర్త, ఇద్దరు పిల్లల ఉన్నారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే సతీమణి పుట్టినరోజు వేడుకలు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 20) కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల కేక్ కట్ చేసిన నేతలు, సౌజన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. సౌజన్య ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. పట్టణంలోని అన్న క్యాంటీన్లో సౌజన్య పుట్టినరోజు సందర్భంగా మూడు పూటలా అన్నదానం నిర్వహించారు. ఉదయం గుర్రం రాజలక్ష్మి ఆధ్వర్యంలో అల్పాహారం అందించగా, మధ్యాహ్నం పట్టణ ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో అన్న సేవ నిర్వహించారు. సాయంత్రం పట్టణ రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో కేక్ కట్ చేసి సౌజన్య గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు అన్న సేవ జరిగింది. ఈ కార్యక్రమాల్లో పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లేశ్వరరావు, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, పార్టీ సీనియర్ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, చుండూరి శ్రీను, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, కాకుమాని ప్రవీణ్, కాకుమాని మాల్యాద్రి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం ద్వారానే దేశ ప్రగతి




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 20) సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని కనిగిరి పట్టణంలోని పివిఆర్ మున్సిపాలిటీ పార్క్ నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సామజిక న్యాయం పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సామాజిక న్యాయంతోనే దేశ ప్రగతి సాధ్యమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు మరియు అవకాశాలను ప్రతి పౌరుడు అనుభవించేలా చేయడమే సామాజిక న్యాయ దినోత్సవం ప్రధాన లక్ష్యమని అన్నారు.సామాజిక న్యాయం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని సమాజంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే అది సాధ్యమవుతుందని అన్నారు.న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ సామాజిక న్యాయం అంటే కుల, మత, లింగ, ఆర్థిక, ప్రాంతీయ బేధాలు లేకుండా సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన హక్కులు, అవకాశాలు మరియు గౌరవం కల్పించడమేనని హక్కుల పై అవగాహన కలిగించారు.అలాగే సామాజిక న్యాయం కోసం న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి రథోత్సవం



పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికి అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. తదుపరి స్థానిక అమ్మవారిశాల కమిటీ ఆహ్వానం మేరకు ఇరువురు అమ్మవారిశాలకు చేరుకుని వాసవి అమ్మవారి కి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి రథోత్సవంలో పాల్గొని రథనాన్ని లాగి



అందరిని ఆకట్టుకున్నారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు వారికి సాదర స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి వేద ఆశీర్వచనాలు అందించారు.









## లైసెన్స్ రద్దు బెదిరింపుతో రూ.20 వేలు లంచం






ఈ నేపథ్యంలో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడన్నారు. ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ప్రణాళికాబద్ధంగా ట్రాప్ ఏర్పాటు చేశారు. శుక్రవారం అధికారి తన నివాసంలో బాధితుడి నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అధికారిని అదుపులోకి తీసుకుని ఆయన కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. సంబంధిత పత్రాలు, లావాదేవీల వివరాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. విచారణ పూర్తి చేసిన అనంతరం కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నట్లు ఏసీబీ ఇన్‌చార్జ్ డిఎస్పీ రామకృష్ణుడు పేర్కొన్నారు. ఈ ఘటన మార్కాపురం జిల్లాలో చర్చనీయాంశంగా మారగా, ప్రభుత్వ శాఖల్లో అవినీతి నిరోధానికి కఠిన చర్యలు అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## బాపట్ల తీరానికి 'గోవా' మోడల్



, పారిశుధ్య సదుపాయాలను దశలవారీగా మెరుగుపరిస్తే పర్యాటకులను ఆకర్షించవచ్చని అధికారులు సూచించారు.క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా బృందం కాండోలిమ్ సముద్రతీరం,కలంగూట్ సముద్రతీరం,బాగా సముద్రతీరం,మిరమార్ సముద్రతీరం,కొల్వా సముద్రతీరం ప్రాంతాలను సందర్శించి మౌలిక సదుపాయాలు, ఆదాయ భాగస్వామ్య విధానంలో నిర్వహణ తీరును పరిశీలించింది. అలాగే చారిత్రక ప్రాధాన్యం గల అగువాడ జైలు మ్యూజియంను దర్శించి పాత కట్టడాలను పర్యాటక





ఆకర్షణలుగా అభివృద్ధి చేసిన నమూనాను అధ్యయనం చేసింది.బాపట్ల తీరాభివృద్ధికి అవసరమైన కీలక అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టమైన మార్గనిర్దేశం చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధి అవకాశాలు పెంపొందేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, తహసీల్దార్ కె. గోపికృష్ణ, మండల అభివృద్ధి అధికారి ఎం. రాజేష్ బాబు, జిల్లా పర్యాటక అధికారి షేక్.అలీ అస్గర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో పీఎంజే జ్యువెల్స్

# నూతన స్టోర్ ప్రారంభం

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే సతీమణి దామచర్ల నాగ సత్యలత**

**సందడి చేసిన మరో అతిథి బిగ్ బాస్ ఫేమ్ తనుజ**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)**

దక్షిణ భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ఆభరణాల బ్రాండ్ గా ప్రసిద్ధి చెందిన పీఎంజే జ్యువెల్స్ తమ విస్తరణలో భాగంగా శుక్రవారం ఒంగోలులో నూతన షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. గుంటూరు రోడ్‌లోని అద్దంకి బస్టాండ్ సమీపంలో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన కొత్త స్టోర్ ఈ ప్రాంతంలోని వినియోగదారులకు పెద్ద రిటైల్ సెంటర్ గా, ఆభరణాల షాపింగ్ కు హాట్ స్పాట్ మారింది. నమ్మకం, హస్తకళ, నూతన ఆవిష్కరణలలో ప్రసిద్ధిగాంచిన 60 సంవత్సరాల విశిష్ట వారసత్వంతో,ాపీజీ జ్యువెల్స్ ఆంధ్రప్రదేశ్ అంతటా తన ప్రశస్తిని విస్తరిస్తూనే ఉంది. కొత్తగా ఆవిష్కరించబడిన ఒంగోలు షోరూమ్‌లో ఆధునిక, సాంప్రదాయ అభిరుచులకు అనుగుణంగా రూపొందించబడిన వేడుక ఉంగరాలు, మంగళసూత్రాలు, సిగ్నేచర్ డిజైన్‌లతో పాటు విస్తృత శ్రేణి బంగారం, వజ్రాలు, పోల్కీ, పురాతన డిజైన్స్, టెంపుల్ డిజైన్స్, పెళ్లి కి అనువైన తేలికపాటి ఆభరణాల సేకరణలు ఉన్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిగ్ బాస్ ఫేమ్ తనుజ, ముఖ్య అతిథి దామచర్ల నాగ సత్య లత (ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు సతీమణి) డిజెఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, పిఎంజె జ్యువెల్స్ రాష్ట్ర అధిపతి హైదర్ అలీ, క్లస్టర్ మేనేజర్ కందుకూరి అరవింద్ కుమార్, ఒంగోలు స్టోర్ మేనేజర్ రూప్ కుమార్, సేల్స్ మేనేజర్ వెంకట సురేష్‌తో పాటు పిఎంజె జ్యువెల్స్ ప్రియ కస్టమర్లతో కలిసి హాజరయ్యారు.

**వైవిధ్యమైన హస్తకళా నైపుణ్యాలు..**
**బిగ్ బాస్ ఫేం తనుజ**

ఈ సందర్భంగా బిగ్ బాస్ ఫేం తనుజ తన ఉత్సాహాన్ని పంచుకుంటూ పిఎంజె జ్యువెల్స్ సమకాలీన చక్కదనంతో సంప్రదాయాన్ని అందంగా మిళితం చేస్తుంది. కొత్త స్టోర్ వైవిధ్యమైన ఆభరణాలు, సంక్లిష్టమైన హస్తకళను చూడటం నిజంగా ఆశ్చర్యంగా ఉంది. ఈ గ్రాండ్ వేడుకలో భాగం కావడం నాకు గౌరవంగా ఉంది. అన్ని ప్రాంతాల్లో పొందుతున్న ఆదరణ వలె ఒంగోలులో బృందం కూడా తమ విజయాన్ని కొనసాగించాలని ఆశిస్తున్నట్లు" తెలిపారు.

**స్థానిక ఉపాధి, ఆర్థిక వృద్ధికి కేంద్రం..**

ప్రారంభంలో దామచర్ల నాగ సత్య లత మాట్లాడుతూ ఒంగోలులో పిఎంజె జ్యువెల్స్ వంటి ప్రఖ్యాత బ్రాండ్ తన ఉనికిని విస్తరించడం ఈ ప్రాంతానికి గర్వకారణం. ఈ కొత్త షోరూమ్ స్థానిక ఉపాధి, ఆర్థిక వృద్ధికి అవకాశాలను సృష్టిస్తూనే నగరం యొక్క రిటైల్ ల్యాండ్‌స్కేప్‌ను పెంచుతుంది. ఇక్కడ ఇలాంటి ముఖ్యమైన ప్రయత్నానికి పిఎంజె బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు. ప్రీమియం ఆభరణాలతో పాటు ఆసక్తిగా లీనమయ్యే షాపింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన విశాలమైన ఈ షోరూమ్‌లో సొగసైన ఇంటీరియర్‌లు, చక్కగా విభజించబడిన ప్రదర్శన ప్రాంతాలు మరియు ప్రతి సందర్శకుడికి సజావుగా షాపింగ్ ను అందించడానికి అనువైన కస్టమర్ సహాయం ఉన్నాయి.

ఈ సందర్భంగా పీఎంజే జ్యువెల్స్ రాష్ట్ర అధిపతి శ్రీ హైదర్ అలీ మాట్లాడుతూ మా బ్రాండ్ విస్తరణలో భాగంగా ఒంగోలు స్టోర్ ప్రారంభం కావడం మా కస్టమర్లకు మంచి క్యూరేటెడ్ ఆభరణాల అనుభవాన్ని అందించడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఒంగోలు ఎల్లప్పుడూ మాకు ముఖ్యమైన మార్కెట్... ఈ షోరూమ్ సంవత్సరాలుగా ఇక్కడ మేము అందుకున్న నమ్మకం, ప్రేమకు నిదర్శనం అని అన్నారు.

**ఉచిత బంగారు నాణెం... ప్రారంభ ఆఫర్.**

ఈ గ్రాండ్ ఓపెనింగ్ జ్ఞాపకార్థం పిఎంజె జ్యువెల్స్ ప్రత్యేకమైన ప్రారంభ ఆఫర్లను ప్రకటించింది. ఇందులో రూ.2.5 లక్షలు అంతకంటే ఎక్కువ విలువైన ప్రతి కొనుగోలు పై ఉచిత బంగారు నాణెం (నిబంధనలు వర్తిస్తాయి) అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇది ప్రారంభ రోజున కస్టమర్ల నుండి గణనీయమైన ఆసక్తిని ఆకర్షించింది.

**స్వచ్ఛత, పారదర్శకత... మా ప్రత్యేకత**

వారసత్వ-నాణ్యత గల హస్తకళ వైవిధ్యంతో ఆకర్షణీయమైన వజ్రాల వివాహ ఆభరణాలకు ప్రసిద్ధి చెందిన పిఎంజె జ్యువెల్స్ స్వచ్ఛత, పారదర్శకత సేవ యొక్క అత్యున్నత ప్రమాణాలను కొనసాగిస్తూనే ఉంది. ఒంగోలు, చుట్టుపక్కల ఉన్న కుటుంబాలను కలకాలం మన్నికనిచ్చే డిజైన్లతో జీవితంలోని అత్యంత విలువైన వేడుకలను జరుపుకోవడానికి ఆహ్వానిస్తోంది.

## కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు ఎనలేనివని



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 20)**

కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు ఎనలేనివని మాచర్ల మండల విద్యాశాఖ అధికారులు కే కోటేశ్వరరావు, అల్లి సురేష్ అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష మోడల్ ప్రశ్నా జవాబు పత్రాన్ని మాచర్ల ఎంఈఓ 1 కే కోటేశ్వరరావు, ఎంఈఓ 2 అల్లి సురేష్ చేతుల మీదుగా ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాళ్లూరి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా గ్రామాలలో బాలబాటల పాఠశాలలు ఏర్పాటు చేయించి బాలబాట ఉపాధ్యాయుల ద్వారా దళిత,పేద విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను ఉచితంగా అందిస్తూ,ఆర్థిక సహాయం చేస్తూ, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలలో ఐదవ తరగతి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ మోడల్ ప్రశ్న జవాబు పత్రాన్ని తయారు చేసి వారికి అవగాహన చేయటం జరుగుతుందని, దానిలో భాగంగానే పల్నాడు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మోడల్ ప్రశ్న,జవాబు పత్రాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు అవగాహన చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని దళిత పేద, విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ దళిత పేద విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాద్, మాచర్ల మండల బాలబాట ఎస్ సి ఓ కుక్కమూడి యాకోబు, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్‌లో మా వాటా ఎక్కడ?



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు ప్రతినిధి, ఫిబ్రవరి 20)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్‌ను సంక్షేమ బడ్జెట్‌గా ప్రచారం చేస్తున్నప్పటికీ, వాస్తవాలు మాత్రం వేరే కథ చెబుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు మేడికొండ సునీల్ అన్నారు. రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) 17.1%, షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) 5.53% నిలిపి సుమారు 23% జనాభా. జనాభా నిష్పత్తి ప్రకారం కనీసం రూ.75,000 కోట్లకు పైగా ఎస్సీ,ఎస్టీలకు కేటాయించాలి. 25% దామాషా ప్రకారం అయితే రూ.83,000-రూ.85,000 కోట్లు రావాలి. కానీ ప్రభుత్వం కేటాయించింది కేవలం ఎస్సీలకు రూ.20,600 కోట్లు, ఎస్టీలకు రూ.9,100 కోట్లు, కలిపి రూ.29,700 కోట్లు, అంటే సుమారు రూ.45,000 కోట్ల లోటు అని అన్నారు.

**ఇది గణాంక పొరపాటు కాదు**
**ఇది సామాజిక న్యాయంపై దాడి**

కన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియాలోని ఆర్టికల్ 38, 39, 46 ప్రకారం వెనుకబడిన వర్గాల అభివృద్ధి ప్రభుత్వపు రాజ్యాంగబద్ధమైన బాధ్యత. ఆంధ్రప్రదేశ్ షెడ్యుల్డ్ కాస్ట్ సబ్ ప్లాన్, ట్రైబల్ సబ్‌ప్లాన్ యాక్ట్ ప్రకారం ప్రకారం జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు తప్పనిసరి. ఈ చట్టాలు అమలులో లేకపోతే అవి కేవలం పుస్తకాలకే పరిమితం అవుతాయి. 75 సంవత్సరాల అన్యాయం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ాజ, ాలకు కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించలేదు. ఫలితం ఏమిటి? పల్లెల్లో రహదారులు లేవు, శుద్ధమైన తాగునీరు లేదు, గృహవసతి తక్కువ, స్మశానవాటికలకు సౌకర్యాలు లేవు, యువతకు ఉపాధి అవకాశాలు లేవు. పారిశ్రామిక వేత్తలకు బకాయిలు పెండింగ్, బడ్జెట్ నిధులను ఇతర పథకాలకి మళ్లించడం వల్ల అసలు లక్ష్యం నశిస్తోంది.

**భూమి లేకుండా విముక్తి లేదు**

బీఆర్ అంబేడ్కర్ తన స్టేట్స్ అండ్ మైనార్టీస్ గ్రంథంలో భూమి సమస్యను కుల విముక్తితో ముడిపెట్టారు. భూమిలేని వర్గాలకు ఆర్థిక స్వావలంబన సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాల్సిన బడ్జెట్‌తో భూములు కొనుగోలు చేసి పంపిణీ చేయాలి. లేకపోతే అభివృద్ధి నినాదాలు ఖాళీ మాటలుగానే మిగిలిపోతాయి. ఎస్సీ, ఎస్టీలకు కనీసం 25% బడ్జెట్ కేటాయించాలి. ప్రత్యేక ఖాతా ద్వారా నిధులను వినియోగించాలి, ఇతర పథకాలకి మళ్లింపును నిలిపివేయాలి. భూముల కొనుగోలు చేసి పంపిణీ చేయాలి. బహుజన పారిశ్రామిక వేత్తల బకాయిలు తక్షణమే చెల్లించాలి. గత 5 సంవత్సరాల ాజ, ా నిధులపై శ్వేత పత్రం విడుదల. బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా జరగకపోతే, కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల కోపాగ్నికి గురికాక తప్పదన్నారు. రాబోయే ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీలు తమ రాజకీయ నిర్ణయాన్ని స్పష్టంగా తెలియజేస్తారన్నారు. ఇది దానం కాదు హక్కు, ఇది ఉపకారం కాదు, రాజ్యాంగ బాధ్యత, ఇది రాజకీయ ప్రశ్న కాదు, సామాజిక న్యాయ ప్రశ్న అని అన్నారు.

## భారత రాజ్యాంగం ప్రకారం సమాజంలో పౌరులందరూ సమానమే





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)**

భారత రాజ్యాంగం ప్రకారం సమాజంలో పౌరులందరూ సమానమేనని ప్రతి ఒక్క పౌరుడు ప్రాథమిక హక్కుల గురించి, వాళ్లు నెరవేర్చవలసిన ప్రాథమిక విధుల గురించి అవగాహన కలిగి ఉండాలని ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఒంగోలు పట్టణంలోని డిఆర్ఎం మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి పాల్గొని ప్రసంగిస్తూ 14 సంవత్సరాలలోపు ప్రతి ఒక్క బాల బాలికలు నిర్బంధంగా నైనా చదువుకోవాలని ప్రభుత్వాలు కల్పించే ఉచిత విద్య, వసతి గృహాలు సదుపాయం, భోజన వసతులను అందుకొని సమాజంలో అన్ని వర్గాల ప్రజల యొక్క విద్యార్థిని విద్యార్థులు చదువు కొనసాగించాలని న్యాయమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వనైల్ జస్టిస్ లీగల్ అడ్వైజర్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థి లింగ బేధంతో సంబంధం లేకుండా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు మండల విద్యాశాఖ అధికారి పి సరస్వతి, ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ వద్ద ఎమ్మెల్యే సతీమణి పుట్టినరోజు వేడుకలు






**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 20)**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని అన్న క్యాంటీన్లో కేక్ కటింగ్ నిర్వహించారు. సౌజన్య ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని, మరెన్నో పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని నేతలు ఆకాంక్షిస్తూ, సౌజన్యకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుర్రం రాజ్యలక్ష్మి సహకారంతో అన్న క్యాంటీన్లో ఉదయం పూట పేదలకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు రాజ్యలక్ష్మి, పార్టీ నేతలు చిలకపాటి మధు, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, వడ్డేళ్ళ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను బకాయిలు వసూలు చేయాలి




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 20)**

కమిషనర్, డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు శుక్రవారం పొదిలి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పొదిలి నగర పంచాయితీ పరిధిలోని ఎక్కువ స్థాయిలో ఉన్న ఇంటి పన్ను బకాయిలు వసూలుకు రెడ్ నోటీసులు జారీ చేయాల్సిందిగా సచివాలయ సిబ్బంది వారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపాల్టీలోని ప్రజలు తమ ఇంటికి సంబందించిన ఇంటి పన్ను, కుళాయి పన్ను సకాలంలో చెల్లించి నగర పంచాయితీ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ ఓ ప్రకటనలో కోరారు.

# రత్నం పాఠశాలలో విద్యార్థులకు నైపుణ్యం పై శిక్షణ






(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 20)

రత్నం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో పూణే నుండి విచ్చేసిన ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ జస్టిస్, సిస్టర్ అరోమా, బ్రదర్ సోలోమన్ రాజు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ గురించి చెడు అలవాట్లను రూపుమాపుటకు, చక్కని స్కిల్స్ డెవలప్ చేసుకుని అనుకున్న గమ్యస్థానాలను వారు చేరుకొనుటకు ప్రణాళికా బద్ధమైన విధానాలను అలవర్చుకొని ముందుకు సాగవాలని చక్కటి ప్రేరానాత్మకమైన వివరణలతో కూడిన సెమినారూను నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులలో నైపుణ్యములను పెంపొందించుటకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా అలవర్చుకొని ముందుకు సాగుటకు చక్కటి సూచనలు చేశారు. ఈ విద్యార్థి దశలో విద్యార్థులకు ప్రతి ఒక్కరు వారిలోదాగిన నైపుణ్యతను ఏ విధంగా వెలికి తీసుకోవాలో తెలియజేశారు. పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుకొని, ఎవరికి వారు వారి గొప్పతనాన్ని తెలుసుకొని దృక్పథాన్ని విడనాడాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి తగ్గట్టుగా కష్టపడి, ఇష్టపడి చదవాలని, చెడు అలవాట్లకు ముఖ్యంగా మద్యపానం ధూమపానాలకు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని,మంచి వారితో స్నేహం చేయాలని, ఏ రోజు చేయవలసిన పని ఆ రోజే చేసు కుంటూ చక్కగా చదివి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధించిన అంశాలను మంచిగా అర్థం చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రత్నం మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ అలవర్చుకుంటే వారి జీవితం చక్కగా సాగుతుందని అనుకున్న లక్ష్యాన్ని వారు సులభంగా చేరుకుంటారని తెలియజేశారు. సిస్టర్ అరోమా మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభకు, నైపుణ్యతలకు కొదవ లేవని వాటిని అభ్యసన అనే ప్రక్రియ ద్వారా కాలానుకూలంగా మార్పు చేసుకుంటూ ముందుకు సాగాలని తెలియజేశారు. వారి అమూల్యమైన మాటలను, సలహాలను హిందీ, ఇంగ్లీష్ నుండి బ్రదర్ సాల్మన్ రాజు తెలుగులో తర్జుమా చేసి విద్యార్థులకు చక్కగా అర్థమగుటకు వివరణ అందించారు. ఇలాంటి కార్యక్రమములు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని పాఠశాల కరస్పాండెంట్ రత్నం తెలియజేశారు. ఈ కార్యక్రమం గురించి విద్యార్థినీవిద్యార్థులు సోఫియా గుణశేఖర్, ఆఫ్రీన, ఉమర్ మొదలగు వారు తమ అమూల్యమైన అభిప్రాయాలను ఈ కార్యక్రమం ద్వారా ఎంతో లబ్ధి పొందామని తెలియజేశారు. ఈ చక్కటి ప్రేరణాత్మకమైన శిక్షణ కార్యక్రమం విద్యార్థినీ విద్యార్థుల జీవితాలలో కొంత మార్పు చేస్తుందని ఉపాధ్యాయులు సరోజమ్మ, బ్యూలా, అనూష, హరిత, కల్పన, ప్రధానోపాధ్యాయులు జి సుబ్బయ్య, పాఠశాల డైరెక్టర్ శ్రీనాథ్ కొనియాడారు.

## దూరదర్శన్‌లో జిల్లా స్ట్రింగర్ల ఎంపానెల్‌మెంట్‌కు గడువు పెంపు

### ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల కోసం డీడీ న్యూస్ స్ట్రింగర్ల నియామకం

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 20)

దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తా విభాగం, విజయవాడ 2026 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం వార్తల సేకరణ నిమిత్తం జిల్లా ప్రతినిధులు (స్ట్రింగర్లు) ఎంపానెల్‌మెంట్‌కు దరఖాస్తుల స్వీకరణ గడువు 10 మార్చి, 2026 వరకూ పొడిగించింది. జర్నలిజంలో అనుభవం కలిగిన వారిని నుంచి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్ఎన్‌యు (ప్రాంతీయ వార్త విభాగం), డీడీకే విజయవాడ హెడ్ ఆఫ్ న్యూస్ షఫీ మహమ్మద్, ఐఐఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి నెలలో ఒక ప్రకటన ద్వారా స్ట్రింగర్ల నియామకానికి ఆహ్వానించిన గడువు 20 ఫిబ్రవరితో ముగుస్తోంది. అయితే ఈ ధరఖాస్తుల స్వీకరణ గడువును 10 మార్చి, 2026 సాయంత్రం 5 గంటల వరకూ పొడిగించడం జరిగింది. పాత్రికేయ రంగంలో అనుభవం, అభిరుచి ఉన్న ఇతరులు ఈ స్ట్రింగర్ల ఎంపానెల్మెంట్ కు ధరఖాస్తు చేయవచ్చు. ప్రసార భారతి నియమ నిబంధనలు అనుసరించి ఇతర సంస్థల్లో పని చేస్తున్న వ్యక్తులూ కూడా స్ట్రింగర్లుగా ఎంపికైతే దూరదర్శన్ లో కూడా వార్తలు అందించి అధనపు ఉపాధి పొందవచ్చును. ఈ ఎంపానెల్‌మెంట్ ద్వారా జిల్లా స్థాయిలో వార్తలు, ప్రస్తుత వ్యవహారాలు, క్రీడలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి దూరదర్శన్ న్యూస్‌కు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తాము దరఖాస్తు చేస్తున్న జిల్లాలోనే నివసిస్తూ, అక్కడే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు రూ. 1,180 ప్రాసెసింగ్ ఫీజుతో కూడిన దరఖాస్తులను దూరదర్శన్ కేంద్రం, విజయవాడలోని ప్రాంతీయ వార్తా విభాగానికి సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 10 మార్చి, 2026 సాయంత్రం 5 గంటల వరకుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఎంపానెల్‌మెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం వంటి సమాచారం క్రింది నోటిఫికేషన్‌లో ప్రసార భారతి వెబ్ సైట్లో పొందుపరిచినట్లు వెల్లడించారు.

## అసైన్డ్ భూమి కలిగిన రైతులకు కూడా విశిష్ట సంఖ్య నమోదు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 20)

ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలాఖరులోగా వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు తప్పకుండా రైతు విశిష్ట సంఖ్య కొరకు రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వం త్వరలో విడుదల చేసే పీఎం కిసాన్‌తో పాటు అన్నదాత సుఖీభవ, పంటల బీమా, రాయితీపై సూక్ష్మ సేద్య, వ్యవసాయ పరికరాలు, అలాగే సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు పొందగలరని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామ వ్యవసాయ సహాయకులు నజ్మా ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో అసైన్డ్ రైతులకు విశిష్ట సంఖ్య నమోదు చేపట్టారు. ఇప్పటివరకు కేవలం పట్టా భూమి కలిగిన రైతులకు మాత్రమే విశిష్ట సంఖ్య నమోదుకు అవకాశం ఉన్నదని, కానీ ఇప్పుడు అసైన్డ్ భూమి కలిగిన రైతులకు కూడా విశిష్ట సంఖ్య నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది కాబట్టి రైతులందరూ త్వరగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. అలాగే రబీ సీజన్లో పంటలు పండించిన రైతులు, వ-పంట నమోదుకు చివరి రోజు అయిన ఫిబ్రవరి 25తేదీ లోపు పూర్తి చేసుకోవాలన్నారు.

# ఉప్పుమాగులూరు జెడ్పీ విద్యార్థులకు 208 సైకిళ్లు
# పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

### అవకాశం ఉన్న గ్రామ పెద్దలూ పాఠశాల అవసరాలు తీర్చాలి

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఫిబ్రవరి 20)

అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బల్లికురవ మండలం ఉప్పుమాగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 208 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రయాణ భారంతో ఎవరూ పాఠశాలలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అద్దంకి నియోజకవర్గ పరిధిలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ముందుగా 8,9 తరగతుల విద్యార్థులకు మాత్రమే అనుకున్నా., చిన్నారుల కోరిక మేరకు 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు అందరికీ సైకిళ్లను అందిస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు ఇంటర్, పాలిటెక్నిక్ విద్యార్థులకూ దాతల సహాయంతో ఉచిత సైకిళ్లను అందించామన్నారు. ఒక్కొక్కరికీ రూ. 6 వేల విలువైన సైకిల్ ను అందించినట్లు మంత్రి స్పష్టం చేశారు. మొత్తం 11,400 వరకు సైకిళ్లు అవసరం అవుతాయని, ఇప్పటికే 7 వేల మందికి పైగా అందించామన్నారు. త్వరలోనే మిగిలిన విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇస్తామన్నారు. కిషోర్ గ్రానైట్స్ కంపెనీ ద్వారా వెయ్యి సైకిళ్లు, అసిస్ట్ అనే స్వచ్ఛంధ సంస్థ వెయ్యి సైకిళ్లు, ఎస్ఈఐఎల్ సంస్థ రెండు వేల సైకిళ్లు అందించిందని చెప్పారు. కొన్ని కంపెనీల సీఎస్ఆర్ నిధులు, దాతలు అందించిన డబ్బుతో విద్యార్థులకు సహాయం చేశామన్నారు.









**గ్రామ పెద్దలు ముందుకు రావాలి....**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు పుస్తకాలు, మంచి యూనిఫాం, షూలు, బ్యాగులు అందించామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. విద్యార్థులు కూడా మంచిగా చదివి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అదే విధంగా ఉళ్లో ఉండే గ్రామ పెద్దలు పాఠశాలలను పట్టించుకోవాలని సూచించారు. చిన్న చిన్న అవసరాలను తీర్చి, స్కూళ్లకు సహాయం చేయడానికి గ్రామ పెద్దలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉప్పుమాగులూరు గ్రామంలో పెద్ద పెద్ద వ్యాపారులు, డబ్బులు ఉన్నవారు కూడా ఎక్కువగానే ఉన్నారని మంత్రి గొట్టిపాటి చమత్కరించారు. మంత్రి వ్యాఖ్యలతో పాఠశాల చిన్నారులతో పాటు గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సరదాగా నవ్వుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




# పని భారం తగ్గించండి
# సచివాలయ ఉద్యోగుల నిరసన ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)

సచివాలయ ఉద్యోగులపై పెరుగుతున్న పని భారాన్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఒంగోలులోని మునిసిపల్ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు సచివాలయ ఉద్యోగులు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎంసీ సచివాలయ జేఏసీ ప్రెసిడెంట్ మహా విష్ణు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకు రోజు రోజుకీ పని భారం పెరుగుతుందన్నారు. సర్వేల పేరుతో, ఇన్చార్జిల పేరుతో, పొంతన లేని పనులకు బాధ్యతలు అప్పగిస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సచివాలయ ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలను ఉంటున్నారు అన్నారు. పని భారంతో మరణించిన సచివాలయ ఉద్యోగులకు కనీస పరిహారం లేదన్నారు. వారి స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టలేదన్నారు. ఇవి కాకుండా బిఎల్ఓ డ్యూటీలను కూడా సచివాలయ ఉద్యోగులకు అప్పగించారు. అనారోగ్యంతో ఉన్నవారు, వికలాంగులు తమ ను బిఎల్ఓ డ్యూటీ లో నుండి తొలగించాలని వేడుకుంటున్నప్పటికీ పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సచివాలయ ఉద్యోగులకు పనిభారం తగ్గించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు రవిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రాణాల కంటే ప్రయాణం ముఖ్యం కాదు
# రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు
## ట్రాక్టర్లు, ఆటోలు, గూడ్స్ వాహనాల పై ప్రత్యేక దృష్టి
## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)**
ప్రకాశం జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, ప్రకాశం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధుల్లో పోలీసు అధికారులు, సిబ్బంది వాహనదారులకు రోడ్డు , ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు.
వాహనదారులు ట్రాక్టర్ల డోర్లు బయటికి తీసి వాటిపై కూలీలను కూర్చోబెట్టుకొని రహదారులపై ప్రయాణించడం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, పగలు, రాత్రి సమయాల్లో కర్రలతో నిండిన ట్రాక్టర్లు రహదారుల పై వెడల్పుగా ప్రయాణించడం వల్ల ఇతర వాహనదారులకు అవగాహన లేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. అదే విధంగా ఆటోల్లో అధిక లోడ్‌తో ప్రయాణికులను తీసుకెళ్లడం, వెనుక డోర్ తీసి ప్రయాణికులను కూర్చోబెట్టడం, డ్రైవర్ పక్కన నియమాలకు విరుద్ధంగా అదనపు వ్యక్తులను కూర్చోబెట్టడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తున్నాయన్నారు. గూడ్స్ వాహనాల్లో (ట్రక్కు ఆటోలు, ట్రాక్టర్స్) ప్రయాణికులను తీసుకెళ్లడం కూడా చట్ట విరుద్ధమై, ప్రమాదాలకు కారణమవుతోందన్నారు. రహదారి నియమాలను పాటించకుండా రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం ఇతర వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి, జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.
వాహనదారులు రాత్రి సమయంలో స్పష్టంగా కనిపించే విధంగా



తమ వాహనాలకు రేడియం స్టికర్లు తప్పనిసరిగా అంటించుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణ దిశగా పోలీసు అధికారులు అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ, నిబంధనలు పాటించకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరంగా తెలియజేస్తున్నారు. ట్రాక్టర్లు, ఆటోలు, గూడ్స్ వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా నడిపినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలి. వాహనానికి సంబంధించిన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ మొదలైనవి) వెంట ఉంచుకోవాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు. ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# పోలేరమ్మ గుడి అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఫిబ్రవరి 20)**
చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్టి కాలనీలోని పోలేరమ్మ గుడికి బోర్, గుడి అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, సంతనూతలపాడు వాణిజ్య విభాగం అధ్యక్షులు శిద్దా సుధాకర్, సొసైటీ చైర్మన్ పూనాటి వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, 11వ వార్డ్ కౌన్సిలర్ గోరంట్ల రామకృష్ణ, మాజీ వైస్ చైర్మన్ చీమకుర్తి కందిమల్ల గంగాధర్‌రావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కట్టా రమణయ్య , ఏకలవ్య యూత్ అధ్యక్షుడు పాలపర్తి శ్రీకాంత్, పోలేరమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కట్టా యానాదమ్మ, ఉపాధ్యక్షులు పేరం నాగయ్య, కమిటీ సభ్యులు, పేరం తిరుమల కట్టా అంజయ్య, దేవరకొండ ఏడుకొండలు, దేవరకొండ వెంకటేశ్వర్లు, దేవరకొండ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో 2 గంటలు ఆగిన వాటర్ ట్యాంకర్లు

### నీటి కోసం ఎదురు చూసిన ప్రజలు
### 9 బిల్లులకు గాను మూడు బిల్లులు మంజూరుతో పునరుద్ధరణ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)**
ఒంగోలులో శివారు ప్రాంతాలకు తాగునీరు అందించే వాటర్ ట్యాంకర్లు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిలిచిపోయాయి. తమకు కట్టాల్సిన బకాయిలు చెల్లిస్తేనే ట్యాంకర్లు తీస్తామని వాటర్ ట్యాంకర్ల యజమానులు భీష్మించుకోవడంతో ఎమ్మెల్యే చొరవతో అధికారులు దిగివచ్చారు. 9 బిల్లుల స్థానంలో మూడు బిల్లులు వెంటనే చెల్లించేందుకు, మిగతా బిల్లులు మార్చి నాటికి ఇస్తాము అని మునిసిపల్ అధికారులు ముందుకు రావడంతో వాటర్ ట్యాంకర్లను యధావిధిగా కొనసాగించారు. ఒంగోలు నగరంలో దాదాపు ప్రతిరోజు 40 ట్యాంకర్ల ద్వారా నగరంలోని శివారు ప్రాంతాలతో పాటు, పలు ముఖ్యమైన ప్రాంతాలకు తాగునీరు మున్సిపల్ అధికారులు అందిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా మునిసిపల్ అధికారులు వాటర్ ట్యాంకర్ కు సంబంధించిన బిల్లులను ఆపివేశారు. ఒక్కొక్క బిల్లు దాదాపుగా రూ. 40 లక్షలు ఉంది. దాదాపు 9 బిల్లు ఆపివేయటంతో ఆ బకాయి రూ. 3.60 కోట్లకు చేరుకుంది. దీంతో వాటర్ ట్యాంక్ యజమానులు మున్సిపల్ అధికారులు బిల్లులు చెల్లిస్తేనే తాము వాటర్ సప్లై చేసేందుకు ముందుకు వస్తామని, లేనిపక్షంలో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిపివేస్తామని పేర్కొంటూ వాటర్ ట్యాంకర్ లను నిలిపివేశారు. అసెంబ్లీ సమావేశాలలో ఉన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు విషయం వెంటనే తెలుసుకొని మూడు బిల్లులను వెంటనే చెల్లించి వెంటనే శివారు ప్రాంతాలకు తాగునీరు యధావిధిగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దీంతో హుటా హుటిన మునిసిపల్ అధికారులు మూడు బిల్లులు రూ.1.20 కోట్లు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. దీంతో వాటర్ ట్యాంకర్‌ల యాజమాన్యం దిగివచ్చి, తాగునీటినీ యధావిధిగా సరఫరా చేసేందుకు వాటర్ ట్యాంకర్‌లను బయటకు తీశారు.

# నూతన పింఛన్లను వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలి

## వికలాంగుల జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 20)**
పెండింగ్‌లో ఉన్న వికలాంగుల పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి నూతన పెన్షన్లను మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వికలాంగుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి. పెద్ద పాలంకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ నూతన పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు గ్రామ సచివాలయాల్లో ఆప్షన్ అందుబాటులోకి తేవాలన్నారు. వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఇంద్ర ధనుస్సు పేరిట ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 7 వరాలను తక్షణమే అమలు చేయాలని కోరారు.ఒక్కొక్క నియోజకవర్గానికి 30 మోటొరైజ్ డ్ స్కూటీలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 1095 జి. ఓ ప్రకారం వికలాంగులకు బంజరు భూములు పంచాలని, వికలాంగులకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు 7 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. అలాగే వికలాంగుల కు 7 వ తరగతి ప్రామాణికంగా నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి. పెద్దపాలంకయ్య మాట్లాడుతూ 2016 వికలాంగుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని, వికలాంగులకు ప్రతి గ్రామ పంచాయతీ లో పక్కా గృహాలను మంజూరు చేసి వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కనమాల కోటేశ్వరరావు, విహెచ్‌పియస్ నాయకులు మన్నెం ప్రభాకర్, ఆవుల శ్రీను, షేక్ నాసర్‌వలి, షేక్ సైదావలి, తెల్లమేకల నారాయణరాజు యాదవ్, బి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లూరులో జేసీ పర్యటన





**(షణ్ముఖ వెలుగు, గుడ్లూరు, ఫిబ్రవరి 20)**
జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి శుక్రవారం గుడ్లూరు మండలంలో పర్యటించారు. చేగూరు గ్రామంలో రామదూత ఆశ్రమానికి భూ బదలాయింపు ( అలీనేషన్ ) కోసం క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించారు. మార్కెట్ ధర చెల్లిస్తామంటూ ఈ గ్రామంలో 4.93 ఎకరాల భూమి కోసం ఆశ్రమ నిర్వాహకులు ప్రభుత్వాన్ని సంప్రదించారు. ఈ నేపథ్యంలో సర్వే నంబర్ 879-2 లోని భూమిని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, స్థానిక రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# పద్యపఠనం విజేతలకు బహుమతులు పంపిణీ






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 20)**
ఈ నెల 21వ తేదీ మాతృభాషాదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కరవది గ్రామంలో పిఆర్ఆర్ జడ్పీ హైస్కూల్ ప్లస్‌లో బాలబాలికలకు శుక్రవారం పద్యపఠనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా నరసం అధ్యక్షురాలు పరాంకుశం కృష్ణవేణి మాట్లాడుతూ మన ఆలోచనలకు, భావాలకు మొదటి వేదిక మాతృభాషేనని వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాదిగా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు మూలాధారం మాతృభాషేనని తెలియజేశారు. ప్రపంచీకరణ యుగంలో ఇతర భాషలు నేర్చుకోవడం అవసరమే. కానీ మన మాతృభాషను మరచిపోకూడదు, ఇతర భాషలను గౌరవించడమే కాక, మన భాషను ప్రేమించి పరిరక్షించాలి. ప్రతి ఇంటిలో, ప్రతి పాఠశాలలో మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలియజేశారు. తెలుగు భాషాభివృద్ధికి నరసం తమవంతు కృషి చేస్తుందని తెలియజేశారు. నరసం ప్రధాన కార్యదర్శి రామచంద్రుని లక్ష్మి మాట్లాడుతూ మాతృభాష మన హృదయ స్పందన లాంటిదని దాన్ని ప్రేమించడం, పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ పివిఎన్ రవికుమార్, పాల్గొని పిల్లలకు అభినందనలు తెలియజేశారు.

# అంకాలమ్మ సమేత మల్లెం కొండేశ్వర స్వామికి రికార్డు స్థాయిలో ఆదాయం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 20)

మల్లెం కొండేశ్వర స్వామి ఆలయంలో గత ఏడాదికన్నా ఈ ఏడాది రికార్డు స్థాయి ఆదాయం వచ్చింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గోపవరం మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ శ్రీ



శ్రీ మళ్లెం కొండేశ్వరస్వామి వారి దేవస్థానం, గోపవరం(మం॥) కడప జిల్లా.

శ్రీ మల్లెం కొండేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బద్వేలు మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ మార్గదర్శకత్వంలో నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి, ఏపీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగినట్లు దేవస్థానం చైర్మన్ మల్లెం కొండయ్య, ఈవో రామలింగారెడ్డి పేర్కొన్నారు. ఈ ఏడాది ఉత్సవాల సందర్భంగా గత ఏడాది కన్నా ఈ ఏడాది ఆలయానికి మొత్తం రూ.5,27,071లు అధికంగా వచ్చిందని వారు తెలిపారు. గత ఏడాది 16 లక్షల 99,702 రూపాయలు రాగా ఈ ఏడాది 22 లక్షల 26,773 రూపాయలు వచ్చిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.5,27,071 అధికంగా వచ్చిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలు సక్రమంగా జరిగేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్, మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్, రూరల్ సిఐ కృష్ణయ్య, గోపవరం తహసిల్దార్ జీవన్ చంద్రశేఖర్, ఎఫ్ఆర్ఓ నయీమ్ అలీ, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, వైద్యారోగ్యశాఖ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీసీల మహాగర్జన భారీ బహిరంగ సభ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 20)

ఈ నెల 22వ తేదీ ఆదివారం గుంటూరు విజయవాడ మధ్య గల నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో బీసీల మహాగర్జన భారీ బహిరంగ సభ లక్షలాది మందితో జరుగుతుందని 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఓట్లు మనవి సీట్లు అగ్రకులాల అనేటువంటి నినాదంతో బీసీలను చైతన్య పరిచే విధంగా 78 సంవత్సరాలుగా బీసీ ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కలిగే విధంగా రాష్ట్రంలోని వివిధ బీసీ మేధావులతో బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని శ్రీనివాసులు తెలిపారు. బీసీల ఆత్మగౌరవం కొరకు పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొని రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని ఈ బహిరంగ సభ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. బీసీ రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని జనాభా ప్రాతిపదికన చట్టసభలలో సీట్లు కేటాయించాలని జనగణ తో పాటు కులగనన చేయాలని డిమాండ్ చేస్తూ ఈ బహిరంగ సభ ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతుందని ప్రతి ఒక్క బీసీ సోదరుడు పాల్గొని సభను జయప్రదం చేయాలని శ్రీనివాసులు తెలిపారు.

# ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం




(షణ్ముఖ వెలుగు, కనిగిరి రూరల్, ఫిబ్రవరి 20)

ఆంధ్రప్రదేశ్ ఏపీ మోడల్ స్కూల్ నందు ప్రవేశాల కొరకు దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 24వ తేదీ నుండి ప్రారంభం కానుందని ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి తులసి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి నెల 31వ తేదీ ఫీజు చెల్లింపు చివరి తేదీ ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 27వ తేదీ ఉంటుందని, అదే రోజు ఫలితాలు విడుదలవుతాయన్నారు. ఏప్రిల్ 30వ తేదీ దస్త్రాల పరిశీలన జరుగుతుందని, అనంతరం పాఠశాల పునః ప్రారంభం నుండి విద్యార్థులు పాఠశాలకు రావచ్చున్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ఐదవ తరగతి చదువుతు ఆరో తరగతి ప్రవేశాల కొరకు విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# సీఎం రాక కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ - సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- సభా ప్రాంగణాన్ని పరిశీలించిన చీఫ్ విప్ జీవీ, జిల్లా కలెక్టర్, ఎస్పీ





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 20)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినుకొండ పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడించారు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు నాయుడు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు వినుకొండకు చేరుకుంటారని జీవీ ఆంజనేయులు వెల్లడించారు.





పట్టణంలోని ఎన్ఎస్పీ కాలనీలోని ప్రజావేదిక సభా ప్రాంగణాన్ని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జిల్లా కలెక్టర్ కృతికాశుక్ల, ఎస్పీ బి కృష్ణారావులతో కలిసి సందర్శించారు. సభ నిర్వహణ తీరుతెన్ను, సీఎం రాకకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మార్గాన్ని పరిశీలించారు. సీఎం చంద్రబాబు సందర్శించనున్న స్వచ్ఛరత్నం స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వినుకొండ పట్టణ శాశ్వత తాగునీటి పథకానికి రూ.210 కోట్లు నిధులు ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రూ.9.60 లక్షల కోట్లు అప్పులు చేసిన జగన్ రాష్ట్రాన్ని దోచుకున్నారని జీవీ ధ్వజమెత్తారు. విదేశీ పెట్టుబడులు ఆకర్షించడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని, రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి రావటంలో సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఆరోగ్య ఆంధ్ర సాధించాలంటే స్వచ్ఛాంధ్ర సాధించాలన్నారు. స్వచ్ఛాంధ్ర సాధించి, స్వర్ణాంధ్రగా రాష్ట్రం అడుగులు వేయాలన్నదే చంద్రబాబు నాయుడు తపన అని జీవీ అన్నారు. రాష్ట్రంలో ఆయు: ప్రమాణం 75 ఏళ్ళ నుండి 90 ఏళ్ళకు పెంచడమే ఆరోగ్య ఆంధ్ర లక్ష్యమని జీవీ వివరించారు. జగన్ అధికారం నుండి దిగిపోతూ చెత్తమీద పన్ను వేయటమేకాక, 85 లక్షల టన్నులు చెత్త వదలి వెళితే రాష్ట్రాన్ని చక్కబెట్టే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని అన్నారు. వినుకొండ పురపాలక సంఘానికి రాష్ట్రంలో 9వ ర్యాంకు రాగా రానున్న రోజుల్లో మొదటి ర్యాంకులో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు హయాంలో 23 లక్షల మరుగుదొడ్లు నిర్మించామని చెప్పారు. ప్రజల మేలు కోరేది కూటమి ప్రభుత్వమేనని జీవీ స్పష్టం చేశారు. వినుకొండ నియోజకవర్గానికి అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎంకు వివరిస్తానని, ఎన్ఎస్పీ స్థలంలో అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు సీఎం సహకారం కోరతామని జీవీ వెల్లడించారు. అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట కోసం సూపర్ సిక్స్ పథకాలకు రూ.70 వేల కోట్లు ఏటా ఖర్చుచేస్తున్నామన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు షెడ్యూలు ఇలా...

మధ్నాహం 12:40 గంలకు సీఎం చంద్రబాబు వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలక్రీడామైనదానంలో హెలీపాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డు మార్గంలో పట్టణంలోని ఎన్ఎస్పీ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికకు చేరుకుంటారు. ప్రజావేదికలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించనున్నారు. అనంతరం స్వచ్ఛరత్నం స్టాల్స్ను సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించనున్నారు. మధ్యాహ్నం 3:05 గంటల నుండి 4:35 గంటల వరకు ప్రజావేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం పాల్గొంటారు. అనంతరం వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సీఎం చంద్రబాబు నాయుడు సందర్శిస్తారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సమీక్షిస్తారు. అనంతరం తిరిగి జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలోని హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. సాయంత్రం 5:45 గంటలకు సీఎం చంద్రబాబు వినుకొండ నుండి ఉండవల్లిలోని తన నివాసానికి బయలు దేరి వెళతారు.

# శనగ రైతులకు అండగా ప్రభుత్వం

- సీఎం యాప్‌లో నమోదు చేసుకొని
- మద్దతు ధర పొందండి
- రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో అధికారులు
- పంట చేతికొచ్చిన తర్వాత రిజిస్టర్ చేయించుకోవాలి
- పంటలకు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించండి
- నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- షెడ్యూల్ ప్రకారం పంటను సెంటర్లకు తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 20)

శనగ రైతులు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. పంట చేతికొచ్చిన వెంటనే సీఎం యాప్‌లో నమోదు చేసుకొని, షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.

**సీఎం యాప్‌లో తప్పనిసరి నమోదు....**

ప్రభుత్వం శనగలను మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రైతులు ముందుగా సీఎం యాప్‌లో నమోదు చేయించుకోవాలని, ఇందుకోసం ఆర్ఎస్‌కే (రైతు సేవా కేంద్రాలు) వద్ద అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలని సూచించారు.

**నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు...**

రైతులకు సౌలభ్యం కోసం నియోజకవర్గం వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. రైతుల పేర్లు నమోదు చేసుకున్న తర్వాత ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తమ పంటను కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రద్దీ లేకుండా, పారదర్శకంగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శనగ పంటకు మద్దతు ధర పొందాలంటే పంటలు కనీస నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు.తేమ శాతం నియమిత పరిమితిలో ఉండాలన్నారు.ఈ ప్రమాణాలు పాటిస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరుగుతుందని చెప్పారు.

**రైతుల శ్రమకు న్యాయం....**

రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.



మార్కెట్‌లో ధరలు మార్పులకు గురైనా, ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తుందని కూటమి ప్రభుత్వంలో రుజువైందన్నారు. గతంలో దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా నల్ల బర్లీ పొగాకును కొనుగోలు చేశామని గుర్తు చేశారు. శనగ రైతులు అందరూ సీఎం యాప్ లో నమోదు చేసుకొని, ప్రభుత్వ మద్దతు ధర ద్వారా లాభం పొందాలని ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com